నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ
Guide to Excellence
విద్యా, ఉద్యోగ సమాచారం
ప్రతి బుధవారం
8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం

- ఛత్తీస్‌గఢ్ సీఎంభగేల్‌కు 508 కోట్లుముడుపులు
- రాజస్థాన్ జల్ జీవన్ మిషన్‌లో అక్రమాలు!
- వాట్సాప్ డాటా భద్రత బాధ్యత సబ్‌స్క్రైబర్‌దే
- ప్రత్యక్ష రాజకీయాల్లోకి కంగనా రనౌత్!
- రాజస్థాన్‌లో అవినీతి, ధరలు పెరిగాయి

లోపలి పేజీల్లో...

శనివారం SATURDAY | 4.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+10+16/12 Pages: 12+10+16/12 | సంపుటి (Volume): 13 | సంచిక (Issue): 150 | వెల (Price) రూ.6.50
PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

తెలంగాణ భవన్‌లో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి, ఆ పార్టీ సీనియర్ నేత పల్లపు గోవర్ధన్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్యే దానం, నేతలు కర్నె ప్రభాకర్, దాసోజు

కాంగ్రెస్, బీజేపీని నమ్మితే ఆగమైపోతం

కేసీఆర్‌తోనే అభివృద్ధి

- తొమ్మిదిన్నరేండ్ల పాలనలో విశ్వనగరంగా హైదరాబాద్
- కండ్లు చెదిరే నిర్మాణాలతో అమెరికాను తలపిస్తున్నది
- కరెంటు కోతలు, తాగునీటి కష్టాలు, గొడవలు లేవు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు
- బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన నేతలకు ఆహ్వానం

> 'మన జేబుల వంద రూపాయల నోటున్నది. మనం నడుచుకుంటా పోతుంటే రోడ్డుమీద చిల్లర పైసలు కనిపించినయి అనుకుందాం. వాటికోసం వంగితే.. జేబుల ఉన్న నోటు పడిపోతది. ఇక్కడ నోటేమో కేసీఆర్. చిల్లర పైసలు కాంగ్రెస్, బీజేపీ. నోటు జేబులో ఉన్నంత కాలం మనకు విలువ తెలువది. పోయినపుడే దాని విలువ తెలుస్తది. చిల్లర మాటలకు పడిపోతే ఆగమైతం.
>
> - మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో తొమ్మిదిన్నరేండ్లుగా సీఎం కేసీఆర్ పాలనలో అద్భుత అభివృద్ధి జరుగుతున్నదని, హైదరాబాద్ నగరం విశ్వనగరంగా ఎదుగుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు అన్నారు. బీఆర్ఎస్‌ను, సీఎం కేసీఆర్‌ను ఓడించాలన్న కాంగ్రెస్, బీజేపీ చిల్లర మాటలకు పడిపోతే ఆగమైపోతామని ప్రజలను హెచ్చరించారు. ఖైరతాబాద్‌కు చెందిన బీజేపీ సీనియర్ నేత పల్లపు గోవర్ధన్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి, వారి అనుచరులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో > iv వ పేజీలో

తొలిరోజు 100 నామినేషన్లు

నోటిఫికేషన్‌తోనే ప్రారంభం

- 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఉ.11 నుంచి మ.3 గంటల వరకు
- 13న నామినేషన్ల పరిశీలన
- 15 వరకు ఉపసంహరణ గడువు

హైదరాబాద్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణ శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ శుక్రవారం విడుదలైంది. ఉదయం గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన వెంటనే నామినేషన్ల పర్వం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 119 నియోజకవర్గాల్లో 100 నామినేషన్లు దాఖలయ్యాయి. 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుంది. 13న నామినేషన్ల పరిశీలన, 15న ఉపసంహరణ ఉంటాయని నోటిఫికేషన్‌లో ఎన్నికల సంఘం తెలిపింది. రాష్ట్రంలో 19 ఎస్సీ, 12 రిజర్వ్‌డ్ స్థానాలతోపాటు మొత్తం 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నట్టు పేర్కొంది. రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన ఆర్వో (ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్) కార్యాలయాల్లో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. పోటీచేసే అభ్యర్థులకు సువిధ యాప్ ద్వారా నామినేషన్ దాఖలు చేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించింది.

రాష్ట్రానికి 375 కంపెనీల పోలీసు బలగాలు

- ఎన్నికల భద్రతకు ఏర్పాట్లు
- 453 కోట్ల విలువైన నగదు, 71 వేల ఫోన్లు స్వాధీనం
- 362 కోడ్ ఉల్లంఘనలు
- 10 కల్లా కొత్త ఓటు దరఖాస్తుల పరిశీలన పూర్తి
- 10 నుంచి ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 205 చెక్ పోస్టుల ఏర్పాటు
- రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వెల్లడి

> iv